క్లుప్తంగా

తాగునీటి కేంద్రం ప్రారంభం



కాజీపేట: మేడారం భక్తుల కోసం తాగునీటి పంపిణీ కేంద్రాన్ని కాజీపేట పట్టణంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు వెనిశెట్టి రఘు సోమవారం ప్రారంభించారు. మేడారం సమ్మక్క, సారలమ్మ దేవతల దర్శనం కోసం రాకపోకలు సాగించే భక్తుల దాహార్తి తీర్చడానికి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి మాదంశెట్టి సంపత్, కొడకండ్ల చంద్రశేఖర్, గంప సంపత్, మునిగేటి రాజు, చిదరాల కిశోర్, ఆకుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు బ్యాగుల పంపిణీ

కాజీపేట: కాజీపేట పట్టణంలో 25 మంది పేదలకు లయన్స్ క్లబ్ సభ్యులు ట్రావెలింగ్ బ్యాగులను సోమవారం పంపిణీ చేశారు. క్లబ్ ఆవరణలో క్లబ్ చార్టెడ్ అధ్యక్షుడు డాక్టర్ ఎంపీ.మల్లికార్జున్ రావు బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో దివ్య ఫుట్‌వేర్ యజమాని ఉపేందర్‌తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

హుండీల బహూకరణ



హన్మకొండ కల్చరల్: రుద్రేశ్వరస్వామి వేయి స్తంభాల దేవాలయానికి హనుమకొండ ఎక్సైజ్ కాలనీకి చెందిన భక్తులు కొమాకుల చేతన్ ఆనంద్, శ్రావణి దంపతుల ఆర్థిక సహాయంతో హుండీలను బహూకరించారు. లక్షా ఇరవై వేల రూపాయల విలువ గల హుండీలను దేవాలయ ఈఓ వెంకటయ్యకు కొమాకుల వెంకటేశ్వర్లు, సుజాత దంపతులు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, అర్చకులు సందీప్‌శర్మ, సిబ్బంది ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి స్థలం కేటాయించండి


హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని పెద్దమ్మగడ్డ శివారులోని స్వయంకృషి మహిళా సొసైటీకి స్థలం కేటాయించాలని నిర్వాహకులు కోరారు. ఈమేరకు బాలసముద్రంలోని ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని సొసైటీ అధ్యక్షురాలు తీగల సుభ, సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు.

బండారు దత్తాత్రేయను కలిసిన బీజేపీ నేతలు



హన్మకొండ: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను బీజేపీ హనుమకొండ అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వి.మురళీధర్ గౌడ్, నాయకులు కలిశారు. చండీగఢ్‌లోని రాజ్‌భవన్‌లో దత్తాత్రేయను జిల్లాకు చెందిన పలువురు నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి, భద్రకాళి అమ్మవారి దర్శనానికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులకు గవర్నర్ దత్తాత్రేయ కృష్ణుడి ప్రతిమలను అందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందం, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్‌స్వామి, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, నాయకులు రావు అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

జాతరకు సెలవు ప్రకటించాలి



విద్యారణ్యపురి: మేడారం మహాజాతర సందర్భంగా హనుమకొండ జిల్లాలోని విద్యాసంస్థలకు ఈనెల 23, 24వ తేదీల్లో సెలవులు ప్రకటించాలని టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సదాశివ రెడ్డి, పెండెం రాజు, బాధ్యులు కోరారు. ఈమేరకు కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్, జిల్లా కోశాధికారి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్‌కు శుభాకాంక్షలు



కాజీపేట: కాజీపేట ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వై.సుధాకర్ రెడ్డిని పట్టణ కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుంచు చంద్రయ్య, నాయకులు బోయిని కుమార్‌యాదవ్, గుర్రపు కోటేశ్వర్, కె.నాగేష్, సందెల విజయ్ కుమార్, రావుల విద్యాసాగర్, సత్యవరపు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

మరాఠా వీరుడికి ఘన నివాళి

మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను నగర వ్యాప్తంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివాజీ గొప్ప పరిపాలన దక్షుడని, అఖండ భారతావని కోసం పోరాడిన యోధుడని పలువురు కొనియాడారు. ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

\- సాక్షి నెట్‌వర్క్



ఆర్ట్స్ కళాశాలలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో ప్రిన్సిపాల్ అయిలయ్య, అధ్యాపకులు



నివాళులర్పిస్తున్న ఎల్‌బీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ డీ హెచ్.రావు, తదితరులు



బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో..



21వ డివిజన్‌లో శివాజీ జయంతి వేడుకలు..



కాజీపేట బాపూజీనగర్‌లో శివాజీ శోభాయాత్ర



మడికొండలో ఛత్రపతి సేనా సభ్యుల ర్యాలీ



కాశిబుగ్గ జంక్షన్‌లో బీజేపీ నాయకులు..



హనుమకొండ హనుమాన్‌నగర్ ఫేజ్ -1 కాలనీలో..

ఉద్యమాల కేంద్ర బిందువు బుద్ధభవన్

హన్మకొండ చౌరస్తా: ఉద్యమాలకు కేంద్ర బిందువైన బుద్ధభవన్ ఘన చరిత్ర ఉట్టిపడేలా, భావితరాలకు స్ఫూర్తి నింపేలా భవనాన్ని పార్లమెంట్ ఎన్నికల్లోపు పునఃనిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సూచించారు. దశాబ్దాల చరిత్రగల హనుమకొండ కుమార్‌పల్లిలోని బుద్ధభవన్ పునఃనిర్మాణ పనులను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పక్షాన పోరాడిన ఉద్యమకారుడు బీఆర్.భగవాన్‌దాస్ నేతృత్వంలో ఆరు దశాబ్దాల క్రితం నిర్మించిన బుద్ధభవన్ అనేక మంది ఉద్యమకారులకు కేంద్రంగా నిలిచిందని కొనియాడారు. బుద్ధుడి ప్రశాంతతను నేటి యువత అలవర్చుకుని సన్మార్గంలో పయనిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని చెప్పారు. కార్పొరేటర్లు పోతుల శ్రీమన్నారాయణ, బైరి లక్ష్మీకుమారి, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, మంచాల స్వామిచరణ్, బుద్ధభవన్ కమిటీ బాధ్యులు బీఆర్.లెనిన్, గోకారపు శ్యామ్, స్థానికులు, అధికారులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

చిరువ్యాపారుల సంక్షేమానికి కృషి

కాజీపేట: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న చిరు వ్యాపారులు సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేను కాజీపేట పట్టణానికి చెందిన చిరు వ్యాపారుల సంఘం సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం, జరిగిన ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడిగా షేక్ అజ్గర్, ప్రధాన కార్యదర్శిగా పల్లాగాని మురళినాథ్, ఉపాధ్యక్షుడిగా సరూల్ బాయి, షరీఫ్, చందు, ముఖ్య సలహాదారుడిగా సయ్యద్ సర్వర్, కోశాధికారిగా వెంపటి రవీందర్, బర్ల వెంకటేశ్వర్లు, విఘ్నేశ్వర్, గౌర్రె మోహన్, రవిచందర్‌ను ఎన్నుకున్నారు.

పర్యావరణ హితంగా జాతరను జరుపుకోవాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

హన్మకొండ: మేడారం జాతరను పర్యావరణ హితంగా జరుపుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సూచించారు. హనుమకొండ సుబేదారిలోని క్యాంపు కార్యాలయంలో వినియోగదారుల సమాచార కేంద్రం హసన్‌పర్తి చైర్మన్ అనుమాండ్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛ మేడారం జాతర కరపత్రాలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, పర్యావరణ ప్రేమికులు ఇట్యాల సతీష్ కుమార్, జనగాని ప్రశాంత్, తిరుపతి, వెంకటేశ్వర్లు, వినియోగదారుల సమాచార కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి చేయూతనందిస్తా..

మామునూరు: పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి తనవంత ఆర్థిక చేయూతనందిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు హామీఇచ్చారు. తిమ్మాపురంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే సోమవారం భూమిపూజ చేశారు. అరుణ, జలగం అనిత, పోశాల పద్మ, విక్టర్, రంజిత్, స్వామి, మేకల సూరయ్య, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు బయ్యస్వామి, సొప్పరి సోమన్న, జోగిరెడ్డి పాల్గొన్నారు.

వడ్డీలేని రుణాల ప్రకటనపై హర్షం

మడికొండ: డ్వాక్రా మహిళా సంఘులకు వడ్డీలేని రుణాలను పునఃప్రారంభిస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటనపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మడికొండ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నీలం రజిని ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటాలకు సోమవారం క్షీరాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తిరిగి వడ్డీలేని రుణాలను ప్రారంభించబోతోందని తెలిపారు. కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు గుర్రం జ్యోతి, రాంపేట అధ్యక్షురాలు రాజక్క, కుమ్మరిగూడెం అధ్యక్షురాలు కృష్ణవేణి, బట్టుపల్లి అధ్యక్షురాలు కవిత, అయోధ్యపురం అధ్యక్షురాలు కల్యాణి, అమ్మవారిపేట అధ్యక్షురాలు రమ్య, మడికొండ అధ్యక్షురాలు రమ, తరాలపల్లి అధ్యక్షురాలు సునీత, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, శంకర్, శ్రీనివాస్, దువ్వ విజయ్, నవీన్‌యాదవ్ పాల్గొన్నారు.



సంబురాలు జరుపుకుంటున్న నాయకులు

భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శిగా గాదె మహేందర్



హన్మకొండ: భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) రాష్ట్ర కార్యదర్శిగా గాదె మహేందర్ ఎన్నికయ్యారు. ఈనెల 17, 18వ తేదీల్లో గోదావరిఖనిలో భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీని ఎన్నుకోగా, హనుమకొండకు చెందిన గాదె మహేందర్ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు మహేందర్‌ను తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.రవీందర్, ప్రధాన కార్యదర్శి మన్నె శశికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.రమణారెడ్డి, నాయకులు తక్కళ్లపల్లి చందర్ రావు, శ్రీనివాస్ అభినందించారు.

6 ఎంపీ సీట్లు కేటాయించాలి

కేయూ క్యాంపస్: వరంగల్ పార్లమెంట్ సీటుతోపాటు మరో ఐదు సీట్లను మాదిగలకు కాంగ్రెస్ పార్టీ కేటాయించాలని మాదిగ విద్యావంతుల వేదిక కాకతీయ యూనివర్సిటీ కన్వీనర్ డాక్టర్ గజ్జల మల్లేశ్ డిమాండ్ చేశారు. వేదిక బాధ్యులు డాక్టర్ ప్రేమ్‌సుందర్, డాక్టర్ మంద వీరస్వామితో కలిసి కాకతీయ యూనివర్సిటీలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మల్లేశ్ మాట్లాడారు. సమావేశంలో కేయూ విద్యార్థి జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మంద వీరస్వామి, జేఏసీ చైర్మన్ డాక్టర్ ప్రేమ్‌సుందర్, ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్, ఎంఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జ్ డాక్టర్ వడ్డెపెల్లి మధు, వివిధ సంఘాల బాధ్యులు డాక్టర్ దామెర భిక్షపతి, డాక్టర్ రవీందర్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ సుదయ్య, శ్రీనాథ్, అనిల్, సూర్యకుమార్ పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఎదగాలి

కాజీపేట అర్బన్: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని సేవాభారత్ సీనియర్ కోఆర్డినేటర్ మట్టెడ ప్రవీణ్‌కుమార్ సూచించారు. 44వ డివిజన్ పరిధిలోని అమ్మవారిపేటలో సేవాభారత్ సౌజన్యంలో నిర్వహిస్తున్న వయోజన విద్యాకేంద్రంలో మహిళలకు ఫినాయిల్, లిక్విడ్ సోప్, హెయిర్ ఆయిల్, హెర్బల్ ఫెయిన్ రిలీఫ్ తయారీపై సోమవారం శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఫెసిలిటేటర్ బొందుగుల కరుణాకర్, పోలెపాక వెంకటస్వామి, మైదం సంధ్య, స్వప్న, స్నేహిత, స్వాతి పాల్గొన్నారు.



శిక్షణ ఇస్తున్న సేవాభారత్ ప్రతినిధులు

గురుకుల అభ్యర్థులకు న్యాయం చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హన్మకొండ అర్బన్: గురుకుల ఉపాధ్యాయ పరీక్షలు రాసిన అభ్యర్థులకు అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు కలెక్టరేట్ కార్యాలయంలో సూపరింటెండెంట్ పి.కృష్ణమూర్తికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో ఉపాధ్యాయ నియామకాల్లో గురుకుల బోర్డు అన్యాయమైన, వివాదాస్పదమైన నిర్ణయాలతో అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా కాకుండా ఇష్టారీతిన నియామకాలు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దాంతో ఒక్కో అభ్యర్థి 2, 3 పోస్టులకు ఎంపిక కావడం వల్ల తర్వాత స్థానంలో ఉన్న వారికి అవకాశం లేకుండా పోతోందని వాపోయారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు అశోక్, ప్రవీణ్, వినయ్, అరుణ్, రామరాజు, నితిన్ పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలకు కృషి



సంఘంలో చేరిన కార్మికులు

ఎంజీఎం: ఎంజీఎం ఆస్పత్రిలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తామని తెలంగాణ ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం (ఐఎన్‌టీయూసీ -3194) నాయకుడు సుదర్శన్‌గౌడ్ తెలిపారు. ఎంజీఎం కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు (బీఆర్ఎస్) అనుబంధ కార్మిక విభాగానికి రాజీనామా చేసి పలువురు ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ ఎంజీఎం బ్రాంచ్ అధ్యక్షురాలు ప్రేమలత ఆధ్వర్యంలో సంఘంలో సోమవారం చేరారు. నాయకుల ఫయిజ్, వీరేందర్, సిద్దయ్య, రతన్, నవీన్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

సరైన మార్గం ఎంచుకుంటే లక్ష్యం సులువు

హన్మకొండ: సరైన మార్గం ఎంచుకుంటే లక్ష్యాన్ని సులువుగా చేరుకోవచ్చని నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుదీ అన్నారు. హసన్‌పర్తి మండలంలోని మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్‌లో వార్షికోత్సవాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మాంటిస్సోరి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ జోస్ నెడుంతుండం, ఎల్లాపూర్ బ్రాంచీ అధ్యక్షుడు గంగ్ర సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ పీస్ జోస్, డైరెక్టర్లు నూకల శ్రీనివాస్, బైజు వర్గీస్, హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు ఎంపిక

ఖిలా వరంగల్: కాజీపేటలోని బిషప్ బెరట్టు హైస్కూల్‌లో విశ్వ అబాకస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాస్థాయి విశ్వ అబాకస్ పోటీలు జరిగాయి. కాగా, రైల్వేగేట్ శాంతినగర్ సన్‌రైజ్ గ్రామర్ హైస్కూల్‌కు చెందిన 2వ తరగతి విద్యార్థి పెండ్లి రిషిక్‌సాయి సత్తాచాటాడు. ఈమేరకు రిషిక్ సాయిని ప్రిన్సిపాల్ బాశెట్టి వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ బాశెట్టి శారద సోమవారం అభినందించారు.

కృషి విజ్ఞాన కేంద్రం సందర్శన

మామునూరు: ఖిలా వరంగల్ మండలం మామునూరులోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఎస్ఆర్ యూనివర్సిటీ అనుబంధ వ్యవసాయ విద్యాలయ విద్యార్థులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారికి కేవీకే ఆవశ్యకతను ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ రాజన్న వివరించారు. పశుగ్రాసం, పెరటికోళ్ల పెంపకం, పశువుల పెంపకం గురించి డాక్టర్ సాయి కిరణ్, డాక్టర్ శశాంక్ వివరించారు.

స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ల ఆవిష్కరణ

వరంగల్ స్పోర్ట్స్: తక్కళ్లపల్లి వెంకటరామ్ నరసింహ రావు (రాము) స్మారక టోర్నమెంట్ వాల్‌పోస్టర్లను బాలసముద్రంలో ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. టోర్నమెంట్ నిర్వహణ కార్యదర్శి మార్నేని ఉదయభానురావు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీలోపు జట్టు వివరాలను నమోదు చేసుకోవాలని, వివరాలకు 99853 38283, నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రామారావు మృతికి సంతాపం

వరంగల్: సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ కమిటీ సభ్యుడు, ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు రామారావు అలియాస్ కూరపాటి లింగమూర్తి మృతికి పార్టీ జిల్లా కమిటీ నాయకులు రాచర్ల బాలరాజు, బండి కోటేశ్వరరావు, మొగిలి ప్రతాపరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో సంతాపం తెలిపారు.

బాలిక అదృశ్యం

ఖిలా వరంగల్: వరంగల్ మిల్స్‌కాలనీ స్టేషన్ పరిధిలోని ఓ కాలనీకి చెందిన 16 ఏళ్ల బాలిక ఆదివారం అదృశ్యమైంది. కిరాణం షాపునకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లిన బాలిక సాయంత్రమైనా తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బాధితులు పోలీసులను సంప్రదించారు. ఈ సందర్భంగా బాలికను ఓ యువకుడు తీసుకెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజీల్లో నిక్షిప్తమైంది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దాడి కేసులో ఇరువురిపై కేసు

ఖిలా వరంగల్: ఓ బార్ షాపులో దాడి చేసుకున్న ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. పాత కక్షలతో దాడులకు దిగినట్లు ఆయన వివరించారు.

నేడు కేయూలో వర్క్‌షాప్

కేయూ క్యాంపస్: ఈనెల 20న కాకతీయ యూనివర్సిటీలో ది ఇంపాక్ట్ ఆఫ్ డిజిటలైజేషన్ ఆన్ సోషియో ఎకనామిక్ కండిషన్స్ ఇన్ తెలంగాణ ఏ క్రిటికల్ సర్వే ఆఫ్ సెలెక్ట్ ఏరియాస్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించనున్నారు.

దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

మడికొండ: మాఘమాసం సోమవారాన్ని పురస్కరించుకొని మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రాతఃకాల మహాన్యాస రుద్రాభిషేకం చేశారు. అనంతరం 108కిలోల నవధాన్యాలతో అభిషేకం నిర్వహించారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో విశేష అర్చనలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషభారతి, అర్చకులు రాగివేడు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, సాయిశర్మ, భక్తులు పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

హన్మకొండ: హనుమకొండ గోపాల్‌పూర్‌లోని బృందావన్ కాలనీలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం సోమవారం జరిగింది. అభయాంజనేయ సహిత పంచాయతన, నవగ్రహ, సంతాన నాగేంద్ర, మహాగణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు, బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, కాలనీల వాసులు పాల్గొని పూజలు నిర్వహించారు.

సీతారామాంజనేయ స్వామి ఆలయంలో..

కాశిబుగ్గ: గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ కాశిబుగ్గ ఓసిటీ రోడ్డులోని సీతారామాంజనేయ సహిత హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని ఓంకారేశ్వరస్వామిని అర్చకుడు శ్రీకాంతాచారి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

నిత్య అలంకరణలో రాజరాజేశ్వరి అమ్మవారు

హన్మకొండ కల్చరల్: ఎంజీఎం ఎదురుగా ఉన్న రాజరాజేశ్వరిదేవి దేవాలయంలో నిర్వహిస్తున్న శిశిర నవరాత్రుల లో భాగంగా అమ్మవారిని నిత్యఅమ్మవారిగా సోమవారం అలంకరించి పూజలు చేశారు. ఆలయ అర్చకుడు లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు.

తాగునీటి ఎద్దడిని నివారించాలి

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లో తాగునీటి ఎద్దడిని నివారించాలని స్థానికులు కోరుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణంతో తాగునీటి పైపులైన్లు ధ్వంసమయ్యాయని తెలిపారు. దాంతో గత కొంతకాలంగా తాగునీరు సరఫరా నిలిచిపోగా, అభ్యర్థన మేరకు బల్దియా ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని వివరించారు. ఈక్రమంలో ట్యాంకర్ల వద్ద పోటీపడి నీటిని పట్టుకోవాల్సిన దుస్థితి నెలకొందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న ప్రజలు

ఆకట్టుకుంటున్న నేషనల్ సిల్క్ ఎక్స్‌పో

హన్మకొండ: హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో నగర వాసులను ఆకట్టుకుంటోంది. దేశం నలుమూలల నుంచి తీసుకువచ్చిన చీరలు బనారస్, కాంజీపురం, బిహార్ టస్సార్, పశ్చిమ బెంగాల్ బైలు, బలుచారి, ఢాకాయ్ జమ్దానీ, మట్కా సిల్క్, ఛత్తీస్‌గఢ్ కోస, గుజరాత్ పటోల, బంధిని, టస్సార్, కాంతా, హ్యాండ్ ప్రింటెడ్, ధర్మవరం, చందేరి, ఎరి, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ కలంకారి, డ్రెస్ మెటీరియల్‌తో పాటు అనేక సర్టిఫైడ్ జెన్యూస్ సిల్క్ ఉత్పత్తుల తయారీదారులందరు ఒకే చోట తమ ఉత్పత్తులను ప్రదర్శించారని నిర్వాహకుడు దినేష్ చిన్యాల్ వివరించారు. ఈ ప్రదర్శన, అమ్మకాలు మరో రెండు రోజుల పాటు కొనసాగనున్నట్లు తెలిపారు.



చీరలు కొనుగోలు చేస్తున్న మహిళలు

కర్ణాటక బ్యాంక్ బ్రాంచి ప్రారంభం



హన్మకొండ: హనుమకొండ సుబేదారి వడ్డెపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన కర్ణాటక బ్యాంక్ బ్రాంచిని కార్పొరేటర్ గుజ్జుల వసంతతో కలిసి గ్రానైట్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎం.చక్రధర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ హనుమకొండ బ్రాంచి మేనేజర్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక బ్యాంక్‌ను ప్రారంభించి 100 ఏళ్లు అవుతున్న సందర్భంగా హనుమకొండలో 920వ బ్రాంచీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏనుమాముల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కరంచంద్, జూనియర్ కళాశాల లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ ఇ.శ్రీనివాసుల రెడ్డి, కర్ణాటక బ్యాంక్ వరంగల్ బ్రాంచి మేనేజర్ బి.అనిల్ కుమార్ రెడ్డి, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.